TIMES OF VARTHA (29-01-2025)mADKAA_times of varha main (13-2).qxd 1/29/2025 6:27 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ బుధవారం, 29 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 171 పేజీలు 10 వెల : 6/-



## పెట్టుబడులన్నీ పారదర్శకమే..

- ఆయా సంస్థల నుంచే వివరాలు తెప్పించుకోవచ్చు
- వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా రూ.1.80 లక్షల కోట్లు సాధించాం
- 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా వచ్చిన పెట్టుబడులు అన్నీ పారదర్శకమే అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఒప్పందాలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెడతామనీ, ఎవరికైనా ఏవైనా సందేహాలు ఉంటే ఆయా సంస్థల నుంచే వివరాలు తెప్పించుకోవచ్చని తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి పెట్టుబడులు పెట్టిన సంస్థలన్నింటికీ ధన్యవాదాలు తెలిపారు. పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల సృష్టే తమ తొలి ప్రాధాన్యత అని చెప్పారు. మంగళవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు తదితరులతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మిగతా 8లో..

## ప్రకృతి వనంగా తెలంగాణ

ఎకో టూరిజం ప్రోత్సాహానికి ప్రత్యేక పాలసీ

- టెంపుల్, హెల్త్ టూరిజంతో మరింత గుర్తింపు : రేవంత్
- ఎక్స్‌పీరియం ఎకో ఫ్రెండ్లీ పార్కు ప్రారంభం
- ఈ పార్క్ హైదరాబాద్‌కు తలమానికం: చిరంజీవి



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

రాష్ట్రంలో టెంపుల్, హెల్త్, ఏకో టూరిజాలను తీసుకొస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని 150 ఎకరాల్లో ఉన్న ఎక్స్‌పీరియమ్‌ను మంగళవారం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సినీనటులు చిరంజీవి, ఎక్స్ పీరియమ్ చైర్మెన్ రామదుగు రాందేవ్‌రావు, పద్మశ్రీ వనజీవి రామయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, అనిల్ కుమార్, సీఎం రమేష్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాల యాదయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, 70 ఎకరాల అడవిని సృష్టించిన దుశర్ల సత్యనారాయణ, రైటర్ విజయేంద్ర ప్రసాద్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐటీ, ఫార్మా రంగాల్లో రాణించిందని, మౌలిక సదుపాయాల్లో దేశ, విదేశాల్లోని ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నాయని తెలిపారు. అయితే తెలంగాణలో టెంపుల్, హెల్త్, ఏకో టూరిజం రావాలన్నారు. వీటి వల్ల రాష్ట్రానికి గుర్తింపు, గౌరవం, ఆదాయం లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే టూరిజం పాలసీపై చర్చిస్తుందని, త్వరలో విధివిధానాలు తీసుకొస్తుందని తెలిపారు. ప్రస్తుతం శుభకార్యాలు చేయాలంటే ఇతర దేశాలు, ప్రాంతాలకు వెళ్లి చేసుకుంటున్నారని, మందిరాలు దర్శించాలంటే తమిళనాడు, ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారని, ప్రకృతిని ఆస్వాదించాలంటే మధ్యప్రదేశ్‌కు వెళ్తున్నారని అన్నారు. కాగా, భవిష్యత్తులో ఇవన్నీ ఇక్కడే చేసుకునేలా టూరిజం పాలసీని రూపొందిస్తామని తెలిపారు. ప్రముఖులు ఇల్లు కట్టుకుంటే గోదావరి జిల్లాల నుంచి మొక్కలు తెప్పించుకునే పరిస్థితి నుంచి నేడు ఎక్స్‌పీరియమ్ నుంచి మొక్కలు తెచ్చుకునేటట్టు చేశారన్నారు. తెలంగాణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మందిరాలు, ప్రకృతి వనరులు ఉన్నాయని అన్నారు. నల్లమల టైగర్ ఫారెస్ట్, కృష్ణానది జలాలు పారిస్తున్న ప్రాంతం మల్లెల తీర్థం వంటివి ఉన్నాయని, వీటికి తగిన ప్రాధాన్యత

మిగతా 8లో..



## నేడు ఇస్రో 'సెంచరీ' ప్రయోగం


స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థ గా ఎదిగిన ఇస్రో చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమైం ది. ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయి ని సాధించడానికి సమయం సమీపించింది. భారత అంతరిక్షపరిశోధన సంస్థ ఇస్రో, తన 100వ ప్రయోగాన్ని బు ధవారం చేపట్టనుంది. ఆం ధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6.23 గంటలకు జీఎస్ఎల్వీఎఫ్ 15 రాకెట్ ద్వారా ఎన్వీస్02 అనే శాటిలైట్‌ను ఇస్రో అంతరిక్షం లోకి పంపించనుంది. అయితే ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ మంగళవారం తెల్లవారు జామున 2.52 గంటలకు ప్రారంభమైంది. 27 గంటల పాటు కొనసాగనున్న ఈ కౌంట్‌డౌన్ బుధవారం ఉదయం 6.23 గంటలకు ముగిసిన తర్వాత నింగిలోకి ప్రవేశిస్తుంది. ఇస్రో ఛైర్మన్‌గా జనవరి 13న బాధ్యతలు చేపట్టిన వి. నారాయణన్‌కు ఇది మొదటి మిషన్ కానుంది. ఈ జిఎస్ఎల్వీ ఎఫ్ 15 రాకెట్ ప్రయోగం కోసం ఇప్పటికే దాన్ని షార్ లోని రెండో లాంచ్ ప్యాడ్ వద్దకు తరలించారు.

## వైభవంగా నాగోబా మహాజాతర

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మెస్రం వంశీయుల అల్లుళ్లు కోనేరులోని నీటిని తోడి మట్టికుండల్లో నింపగా, ఆ కుండలను మహిళలు తలపై పెట్టుకొని వరుసగా నాగోబా ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయం పక్కనే ఉన్న పాత మట్టి పుట్టల వద్ద నుంచి అల్లుళ్లు మట్టిని తీసుకొని రాగా ఆడపడుచులు తెచ్చిన నీటితో మట్టిని కలిపి పుట్టలను తయారు చేశారు. తయారు చేసిన పుట్టల నుంచి మట్టిని ఉండల రూపంలో తీసుకుని ఏడు వరుసలతో బౌలదేవతను తయారు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పుష్యమాసం అమావాస్యను పురస్కరించుకుని రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా మహాజాతర మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఆదీవాసీల ఆరాధ్య దైవమైన నాగోబాకు పవిత్ర గోదావరి జలాలతో ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు, పూజారీ (కటోడ) మెస్రం దేవ్‌రావు, మెస్రం కోసురావు పూజలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి వరకు బేటింగ్ (కొత్త కోడళ్ల పరిచయం), భక్తుల దర్శనం, ప్రత్యేక పూజలు కొనసాగాయి. కాగా, మంగళవారం ఆలయ ప్రాంగణం గేటు వద్ద పాము ప్రత్యక్షమైంది. పామును చూసేందుకు భక్తులు ఎగబడ్డారు.





## అన్నదాతలూ కాంగ్రెస్‌ని నిలదీయండి

- 'రైతుబంధు' రద్దుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర
- బోనస్ విషయంలోనూ మోసం
- 100 మాఫీ అయితే రాజకీయ సన్యాసం
- నల్లగొండ రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. అందుకే రైతుభరోసాను ఎన్నికలప్పుడు మాత్రమే ఇస్తూ రైతాంగాన్ని మోసం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలయ్యాక రైతుబంధును రద్దు చేస్తారు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్‌తో మంగళవారం నల్లగొండలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు మహాధర్నాలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో రైతులు నాట్లు వేసే సమయంలోనే రైతుబంధు వచ్చేదని, కానీ రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఎన్నికలప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే 2023 యాసంగి కోసం రూ.7,600కోట్ల రైతుబంధు నిధులు ఇస్తుంటే, ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసి ఆపించిన రేవంత్‌రెడ్డి, ఆ డబ్బులనే పార్లమెంట్ ఎన్నికల ముందు విడుదల చేశారని విమర్శించారు. ఆ తర్వాత ఈ వానాకాలంలో రైతుబంధు ఎగ్గొట్టారని, ఇప్పుడు మళ్లీ జడ్పీటీసీ, ఎంపీటీసీ,

మిగతా 8లో..

## 31 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు



**న్యూఢిల్లీ :** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించాక బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతాయి. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల 2025 సంవత్సరం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. నిర్మల రికార్డుస్థాయిలో వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

## బండి సంజయ్‌వి దిగజారుడు మాటలు

టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తన ఉనికి కోసం దిగజారి వ్యాఖ్యలు చేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడా రు. ఎంతో మంది కరసేవకులను కాల్చి చంపిన వారికి అవార్డులిచ్చారని గుర్తుచేశారు. గద్దర్ త్యాగం మరువొద్దని హితవు పలికారు. మావోయిస్టు భావజాలం ఉన్న వారిని బీజేపీలో చేర్చుకున్నారని గుర్తుచేశారు. బండి సంజయ్ మాటల వల్ల పద్మశ్రీ అవార్డుల విలువ తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశ్రీ అవార్డులకు పార్టీ రంగును పులుము తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దర్‌ను కించపరచడమంటే ప్రతి ఒక్క ఉద్యమకారున్ని కించపరిచినట్టేనన్నారు. గద్దర్ పాడిన పాటతో తెలంగాణ వచ్చిందని గతంలో బీజేపీ నాయకులు మాట్లాడారని గుర్తుచేశారు.

TIMES OF VARTHA (29-01-2025)mADKAA_times of varha main (13-2).qxd 1/29/2025 6:27 AM Page 2

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## నేషనల్ గేమ్స్ సైక్లింగ్ టెక్నికల్ అఫీషియల్‌గా విజయ్ కాంత్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సైక్లింగ్ జాతీయ క్రీడలకు నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు టెక్నికల్ అఫీషియల్ గా నియమితులయ్యారు. ఉత్తరాఖండ్ లో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు జరగనున్న 38వ జాతీయ క్రీడలకు సైక్లింగ్ క్రీడాంశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావ్ ను టెక్నికల్ ఆఫీషల్ నియమిస్తూ గా సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ సెక్రెటరీ జనరల్ మనింధర్ పాల్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విజయ్ కాంత్ రావ్ తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్, నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నరు. విజయ్ కాంత్ జాతీయ క్రీడలకు టెక్నికల్ ఆఫీషల్ గా నియామకం పట్ల తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ సంఘ అధ్యక్షుడు పి. మల్లా రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు ఈగ సంజీవ్ రెడ్డి, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జీ. వి. కృపాకర్ రెడ్డి, ఉపాదక్షుడు రాజ్ కుమార్ సుబేదార్, టి. సూర్య ప్రకాష్, పి. నర్సింగ్ రావ్, కోశాధికారి సురేందర్, సభ్యులు బి. రాకేశ్ కుమార్, ఆకుల నరేశ్, దుర్గా మలేష్, శరత్ కుమార్ గౌడ్, గడ్డం రవి, ఆర్. నరేశ్ కుమార్ తదితరులు విజయ్ కాంత్ రావు ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## నూత్ పల్లి, తొండాకూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## నాసిరకం బియ్యం, చినిగిపోయిన బస్తాల పట్ల అసంతృప్తి

### సబ్జెక్ట్ లలో వెనుక బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నందిపేట మండలంలోని నూత్ పల్లి, తొండాకూర్ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. నూత్ పల్లి లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. అన్నం సరిగా లేకపోవడానికి గమనించిన కలెక్టర్, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నాసిరకంగా ఉండడం, బస్తాలకు ట్యాగ్ లు లెకుండా చిరిగిపోయి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాసిరకం బియ్యం స్థానంలో నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను



సందర్శించి విద్యాబోధన తీరును గమనించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. అనంతరం తొండాకూర్ లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత సంవత్సరం పదవ తరగతిలో వచ్చిన ఫలితాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసారి నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పాఠశాలలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ అనంతరం కలెక్టర్ నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు.స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిపేట్ తహసీల్దార్ ఆనంద్, ఎంపీఓ లక్ష్మీప్రసాద్ తదితరులు ఉన్నారు.

## జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్‌గా జిల్కార్ విజయానంద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






జెసిఐ ఇండియా అల్యూమిని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ గా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జిల్కార్ విజయానంద్ నియ మితులయ్యారు. ఇటీవల లోని హొటల్ జల్వాన్ లో నిర్వహించిన జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. మొదట 2025 జోన్ 12 చైర్మన్ గా డీవీఎస్పి గుప్త కు 2024 చైర్మన్ జి వి ఎన్ రాజు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం 2025 చైర్మన్ డీవీఎస్పి గుప్త వారి 2025 బోర్డు సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు. ఇందులో భాగంగా ఇందూర్ కు చెందిన జిల్కార్ విజయానంద్ వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. జె సి ఐ లో 2011 నుంచి 2020 వరకు సేవలను గుర్తించి తనకు అలుమ్ని క్లబ్ లో స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉందని, దీనికి కారణం తన జె సి ఐ ఇందుర్ కుటుంబ సభ్యులనీ విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జాతీయ అధ్యక్షురాలు అంజలి గుప్త బాత్ర, జాతీయ అధికారులు సునీల్ కుమార్, మనోజ్ టక్కర్, కమల్ కుమార్ , కిరణ్ బంటు, జోన్ జెసిఐ అధ్యక్షుడు చతుర్వేది వుటుకూరు, వైస్ చైర్మన్ లు నవీన్ చవళ్ళ, శ్రీనివాస్ వీరబొమ్మ, సురేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్యంసుందర్, డైరెక్టర్ చంద్రశేఖర్, ఇందూర్ సభ్యులు లావణ్య, పద్మ శ్రీనివాస్, ఆనంద్ సోమాని పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే కప్ ఫుట్బాల్ ట్రోఫీ నిజామాబాద్ స్పోర్టింగ్ క్లబ్ కైవసం





### రన్నర్ అప్ గా ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్

### ముఖ్య అతిథిగా హాజరై ట్రోఫీలను బహుకరించిన రెవరెండ్ ఫాదర్ జార్జ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిపబ్లిక్ డే కప్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫిని నిజామాబాద్ స్పోర్టింగ్ క్లబ్ జట్టు చేసుకుంది. ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "7 ఏ సైడ్ " ఫుట్బాల్ టోర్నీలో 10 జట్లు పాల్గొన్నాయి. ఒక మ్యాచ్ కు ఇరుజట్లకు చేరో 20 నిమిషాలు చొప్పున సమయాని కేటాయించి మ్యాచ్లు నిర్వహించారు. ఈ మ్యాచ్లలో ఆతిథ్యమిచ్చిన ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ జట్టు, మరోవైపు నుంచి నిజామాబాద్ స్పోర్టింగ్ క్లబ్ జట్టు ఫైనల్ కు చేరుకున్నాయి. ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ హెూరాహెూరీగా సాగింది. ఫైనల్ మ్యాచ్ చెరో 25 నిమిషాల సమయానికి కేటాయించి మ్యాచ్ నిర్వహించగా ఆది నుంచే దూకుడుగా ఆడిన నిజామాబాద్ స్పోర్టింగ్ క్లబ్ జట్టు 2 గోల్ లు చేసింది. అయితే సెకండ్ హాఫ్ లో ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ ఒక గోల్ చేయగలిగింది. అయితే ఆట ముగిసిన సమయానికి రెండు గోల్ ల ఆధిక్యంలో ఉన్న నిజామాబాద్ స్పోర్టింగ్ క్లబ్ ఘన విజయం సాధించి రిపబ్లిక్ డే కప్ ట్రోఫీ ని కైవసం చేసుకుంది. పోరాడి ఓడిన ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ జట్టు రన్నర్ అప్ ట్రోఫీని దక్కించుకుంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి స్థానిక చర్చ్ ఫాదర్ ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సిహెచ్ జార్జ్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. ఫ్రెండ్స్ ఫుట్బాల్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ బండారి భక్త పాల్ నేతృత్వంలో అధ్యక్ష కార్యదర్శులు జవాజి పాల్ విలియమ్స్, తమ్మాడి డేవిడ్ ప్రసన్న కుమార్ పర్యవేక్షణలో ఈ మ్యాచ్లు నిర్వహించారు. కనికెర గిరి, బొబ్బిలి మురళి, ఎండల ప్రదీప్, కెనేత్, ఆనంద్ తోపాటు డేవిడ్ రెఫరీలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు నిరతి పవన్ కుమార్, సానం ప్రసన్న కుమార్ బాబ్జి, బల్యారి చాల్స్ విలియం లక్, జయనంద్ ప్రీస్లీ, విన్సెంట్ వేదాంతరావు వివేక్ టెనిసన్, మెల్విన్ బంటి తదితరులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్షిప్ ట్రోఫీలను చింతల సోదరులైన భక్త రాజ్, జయపాల్, జాన్సన్ నెల్సన్ కలిసి స్పాన్సర్ చేశారు. ఇందులో భాగంగా ఫుట్బాల్ క్రీడాభిమానులు సన్నీ టెంట్ హౌస్ నుంచి నిర్వాహకులు జాన్సన్ తరపున టెంట్, కుర్చీలు, స్టేజ్, వంట పాత్రలను స్పాన్సర్ చేశారు. అదేవిధంగా గొల్ల విన్సన్ మార్క్ తన వంతుగా వంట సామాగ్రిని, సరుకును అందజేశారు. సీనియర్ ఎఫ్ ఎఫ్ సి క్రీడాకారుడు, మాజీ కార్పొరేటర్ బొబ్బిలి మురళి రెండు ఫుట్బాల్ లు, ఫ్లెక్సీ, గ్రౌండ్ వాటరింగ్ ఇతర అవసరాలను అందజేశారు. అదేవిధంగా త్రాగునీటిని ( మినరల్ వాటర్) రాజు యాదవ్ స్వచ్ఛందంగా తన వంతుగా అందజేశారు. గ్రౌండ్ మార్కింగ్ విషయంలో కోచ్ ఆమిర్ సహకారం అందించారు. అదేవిధంగా క్లబ్ సభ్యులు నర్సింగ్ రావు, ఎండల ప్రదీప్, సమర రవి, జుంబరాతి అనిల్, ఎన్. వరప్రసాద్, అరుణ్, రఘు, శివ, డి ఆర్ ప్రదీప్, సంతోష్, మెండి రాజు, మతియాస్, తిరుపతి, చిన్న మురళి, సుకేష్, అరుణ్ జాన్, దినేష్, ప్రశాంత్ కుమార్, రాజమల్లు, తేజస్ తదితరులు టోర్నమెంట్ నిర్వహణలో విజయవంతానికి సహకారం అందించారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్లో విజయ్ విద్యార్థుల ప్రతిభ


### జిల్లా జట్టు విజయానికి కీలక పాత్ర పోషించిన జాహ్నవి, మధుశ్రీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్లో విజయ్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. నిజామాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్ లో అస్మిత ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి ఫుట్బాల్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల జట్లు ఇందులో పాల్గొనగా నిజామాబాద్ జిల్లా జట్టు టోర్నీ ఛాంపియన్ గా నిలిచింది. అయితే ఈ టోర్నమెంట్ లో విజయ్ హై స్కూల్ లో చదువుతున్న సిహెచ్ జాహ్నవి యాదవ్, జె. మధుశ్రీ యాదవ్ అద్భుత ప్రతిభ ప్రదర్శించి జట్టు విజయానికి వెన్నెముకగా నిలిచారు.అంతే కాకుండా అధిక గోల్ లు చేసిన జాహ్నవి బెస్ట్ స్కోరర్ అవార్డును అందుకుంది.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏ కార్యక్రమంలో విజయ్ విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత అభినందించారు.

## యువమోర్చా బిజెపి మండల అధ్యక్షునికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఓబీసీ యువ మోర్చా బిజెపి మండల అధ్యక్షునిగా ఠాణాకలాన్ గ్రామానికి చెందిన గుండా శ్రీనివాస్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రం శివారులోని పెద్దమ్మ ఆలయంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో అప్పగించిన పదవికి న్యాయం చేస్తూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. బోధన్ నియోజకవర్గం బిజెపి శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నపు ఓడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు,సంయుక్త కార్యదర్శులు అశోక్, స్వామి, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## నరేంద్ర మోడీ మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

.ప్రధానమంత్రి నరేంద్రమోది, ఎం ఆర్ పియస్ వ్యవస్థాపకులు మండకృష్ణ మాదిగా చిత్రపటాలకు మాక్లూర్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి ఆధ్వర్యములో మండల అన్నిగ్రామాల మాదిగలు మాక్లూర్ కేంద్రం శుభాస్ నగర్ కూడలిలో పాలభిషేకం చేశారు.కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా మంద కృష్ణ కి మరియు ప్రధాన మంత్రి మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకొన్నారు.ఈ సందర్భంగా ఎం ర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సరికెలపోశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పిబ్రవరి 7 వ తేది జరుగబోయే లక్షడప్పులు, వేయి గొంతుకలు కార్యక్రమమంలో మాదిగలందరు పాల్గొని విజవంతం చేయాలని అన్నారు .కార్యక్రమంలో ఎం ఆర్ ఎస్ పి ఎస్ మండల అధ్యక్షులు పంగెరచిరంజీవి, అధికార ప్రతినిధి కంతం రమేష్, ఎంయస్పి అధ్యక్షులు గుడ్డోల్ల భాస్కర్, అధికార ప్రతినిధి రవి, దర్గల సాయిలు, తెడ్డు శేఖర్, సంతోష్, లక్ష్మన్ , బాబన్న, రాజు, ఒడ్డెన్న, , గణేష్, విజయ్, శ్రీనాథ్%ఎ%,ఒడ్డెన్న రాకేష్, దిలీప్, సాయికుమార్, అంజి, విశిష్ట అతిథిగా పద్మ మాదిగ పాల్గొన్నారు

## పోస్టల్ శాఖలో ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామానికి చెందిన యువకుడు పోస్టల్ శాఖలో ఉద్యోగం సాధించగా ఆ యువకునికి గ్రామస్తులు, యువ కులు మంగళ వారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన దేవాసోత్ రమేష్ అనే యువకుడు ఇటీవల తపాలాశాఖ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉద్యోగం సాధించాడు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు రంజిత్ కుమార్, కిషోర్ కుమార్,ప్రవీణ్, కళ్యాణ్, రాజేందర్, భాస్కర్, చింటూ,కన్నాలు దేవాసోత్ రమేష్ లతోపాటు గ్రామస్తులు,యువకులు తదితరులు ఉన్నారు.

## అలరించిన దేశభక్తి కవిసమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక లక్ష్మీ గణపతి ఆలయంలో జరిగిన దేశభక్తి కవిత్వం అందరినీ అలరించింది. లక్ష్మి గణపతి ఆలయం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కవి సమ్మేళనానికి ప్రముఖ పద్య కవి అష్టావధాని డాక్టర్ గణపతి అశోక్ శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి ప్రతికవి తన రచనల్లో తప్పకుండా రాయాల్సిన అంశంగా పొందుపరుస్తు ఉండాలని, ప్రాచీన సాహిత్యంలో దేశభక్తిని, దేశం మీద భక్తిని ప్రతిబింబిస్తూ వచ్చిన పద్యాలను గుర్తు చేస్తూ ఆధునిక కాలంలో దేశభక్తి పద్య కావ్యాలుగా వచ్చిన శివభారతం, రాణా ప్రతాప్ సింహ చరిత్ర ఇంకా ఇతర పద్య కావ్యాలను గుర్తు చేసి, కవులు నిత్య నూతన భావజాలంతో నిత్య నూతన తేజంతో కవితలు రాయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రముఖ కవి డాక్టర్ కాసర్ల నరేష్ రావు తెలుగు సాహిత్యంలో దేశభక్తి అనే అంశం మీద ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాసర్ల మాట్లాడుతూ భావ కవిత్వంలో భాగంగా దేశభక్తి ఒక పాయగా వర్ధిల్లిందని కరుణశ్రీ, విశ్వనాథ, కృష్ణశాస్త్రి మొదలైన కవులందరూ కూడా దేశభక్తిని కవిత్వాన్ని అద్భుతంగా పండించాలని ఉదాహరణలతో తెలిపారు. అలాగే నవలా సాహిత్యంలో మాలపల్లి నవల ప్రత్యేకతను వట్టికోట అళ్వారు స్వామి ప్రజల మనిషి నవలను, దాశరథి రంగాచార్య చిల్లర దేవుళ్ళు,మోదుగు పూలు వంటి నవలలను వాటి పరిచయాన్ని వేదిక ముందు ఉంచారు. దేశభక్తి ఎప్పటికీ కవులు తమ రచనల్లో ప్రతిబింబిచ్చేటట్టుగా రాయాలని వారు కోరుతూ ఆధునిక వర్తమాన కాలంలో దేశభక్తి అంటే ఎవరి విధులను వారు వందశాతం నిర్వహించుకోవడం అని కొత్త నిర్వచనాన్ని వేదికకు అందించారు. ఈ సభలో సమన్వయకర్తగా చింతల శ్రీనివాస్ గుప్త సభను వైభవంగా నిర్వహించారు. దేశభక్తి ప్రపూరితమైన కవితలను కవులు వినిపించారు. ఈసభలో ప్రముఖ సైన్సుకవి తంగుడిగె శ్రీనివాస్, కవులు తిరుమల శ్రీనివాస్, ఇప్ప కాయల సుదర్శన్, సాయిప్రసాద్, స్వర్ణ సమత, సంధ్యారాణి, అరుంధతి, ఎనగందుల లింబాద్రి, నక్షత్రం సత్యనారాయణ స్వామి, చెన్న శంకర్, డాక్టర్ పోత్నూరి లక్ష్మణ్, బోర్గాం ఉన్నత పాఠశాల, కులాస్పూర్ పాఠశాల విద్యార్థులు, తదితర 30 మంది కవులు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో జనవరి 29 నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి, సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జనవరి 29 నుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జనవరి 29న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎతిక్స్ హ్యూమన్ వాల్యూస్ (బాక్ల్ విద్యార్థులకు మాత్రమే), జనవరి 30న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పర్యావరణ విద్య, జనవరి 31న ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 1న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ అంశాలలో క్వాలిఫైయింగ్ పరీక్షలు, ఫిబ్రవరి 3 నుండి ఫిబ్రవరి 22 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల



వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు ప్రభుత్వ జూనియర్ (10), సాంఘిక సంక్షేమ (4), వెనుకబడిన తరగతుల సంక్షేమ (2), మైనార్టీ సంక్షేమ (2), కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు (3), ఆదర్శ పాఠశాల / జూనియర్ కళాశాలలు (5), టిజిఆర్జెసి (1), ప్రైవేట్ అన్ఎయిడెడ్ (12) మొత్తం 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంపిసి, బిపిసి విద్యార్థులు మొత్తం 3 వేల 850 మంది, ఒకేషనల్ 1 వేయి 936 మంది పరీక్షలకు హాజరు కానున్నారని వివరించారు. పరీక్షల నిర్వహణ కొరకు హైపవర్ కమిటీని నియమించి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్వాడ్, ఇన్విజిలేటర్ల నియామకం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిసి కెమెరాలతో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా టిజిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో బస్సులు నడపాలని, బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో అంతరాయం లేకుండా ఇంటర్నెట్తో పాటు పారిశుద్ధ్యం, త్రాగునీరు, అత్యవసర వైద్య సేవలు, బందోబస్తు ఇతర సంబంధిత శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, బిఎస్ఎన్ఎల్ జెటిఓ కె రాజేష్, విద్యుత్ శాఖ అధికారి ఎన్ సాయికృష్ణ, సాంఘిక సంక్షేమశాఖ డిసిఓ కోల నాగేశ్వర్రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆటో కార్మిక సేవ సమితి గౌరవ చైర్మన్ గా గాజుల ముఖేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఆటో కార్మిక సేవా సమితి గౌరవ చైర్మన్ గా మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ముఖేష్ గౌడ్ కు మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సేవాసమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ గౌడ్ నియమక పత్రాన్ని అందజేసి,అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ, ఆటో కార్మికుల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కోశాధికారులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జైతపూర్ గ్రామస్తులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతులకు రైతు భరోసా,ఉపాధికూలీలకు ఆత్మీయ భరోసా,పేదలకు రేషన్ కార్డులు,ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం పట్ల జైతపూర్ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం జైతపూర్ గ్రామంలో రైతులు, మహిళలు,ఉపాధి కూలీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్బంగా సొసైటీ చైర్మన్ నారాయణ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ తమ గ్రామంలో లబ్ధిదారులకు అందుతున్నాయని అన్నారు. జనవరి 26న అమలు చేసిన సంక్షేమ పథకాల నగదు లబ్దిదారుల ఖాతాలో జమయ్యాయని,ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఇచ్చిన హామీ లన్నీ నెరవేరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూరిబాబు,కృష్ణా రావు,బుల్లయ్య చౌదరి,పాషా,తోట నవీన్,యాదమ్మ, భులక్ష్మి, అఖిలేష్,పరుశురాం,గ్రామస్థులు కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని నిర్మాణాలు నిలిపివేయాలని అధికారులకు వినతి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఓవర్గానికి చెందిన ప్రార్థన మందిర నిర్మాణం చేపట్టరాదని కోరుతూ కాలనీవాసులు, హిందూవాహిని, బీజేవైఎం నాయకులు పంచాయతీ సెక్రటరీకి, తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు.మంగళవారం ఎడపల్లి మండల కేంద్రం లోని గోవింద్ పూర్ కాలనీలో ఎలాంటి పర్మిషన్స్ లేకుండా మజీద్ నిర్మాణం కోసం ఓవర్గానికి చెందిన కొందరు వ్యక్తులు అక్కడ స్థలాన్ని పరిశీలిస్తు న్నారని ఆరోపిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మజీద్ ను ఆపివేయాలని కాలనీవాసులు ఎడపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీకి ఎమ్మార్వో దన్వాల్ హిందూవాహిని, బీజేవైఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

## దుర్గయ్య కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని జగటి చెందిన దుర్గయ్య కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. విద్యా నగర్ లోని దుర్గయ్య స్వగృహంలో మంగళవారం సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో దుర్గయ్య కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మన్లు సూరం శ్రీనివాస్, గోవిందుల శంకర్, గంగిపల్లి అంజి, కోశాధికారి చొప్పరి లచ్చన్న, బొల్లు రవి, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, ఎండి ఇన్నస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మామిడాల చారి, బొల్లం రమేష్, కోట శ్రీనివాస్, బోట్ల స్వామి, లింగాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యార్థులు ఇష్టపడి చదివి, ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహంలో 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇష్టపడి చదవాలని, పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. 2025 వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం



కావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి, నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, డైట్ చార్జీలు పెంచి, నూతన మెను ను అమలు చేస్తూ, సకాలంలో పోషక విలువల ఆహారాన్ని అందిస్తూ, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కలిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ, ప్రయత్న లోపం లేకుండా కృషి చేసి, ఉన్నత చదువులతో ఎదగాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని సన్మానించడంతో పాటు జాతీయ స్థాయిలో అండర్-17 క్రికెట్ జట్టుకు ఎంపికైన జైపూర్ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహ విద్యార్థిని ఈ సంజన ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అధికారి డి భాగ్యవతి, వసతి గృహ సంక్షేమాధికారులు పెండం శ్రీహరి, కొండా ధర్మానంద్ గౌడ్, మంద తిరుపతి, బొడ్డు శ్రీనివాస్, మోహిసిన్ అహ్మద్, నరేష్, ఎం సరిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వీధి బాలున్ని పాఠశాలలో చేర్పించిన అధికారులు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో కార్మిక శాఖ,చైల్డ్ ప్రొటెక్షన్ శాఖ, పోలీస్ శాఖ, వైద్య, విద్యశాఖలు ఎడపల్లి మండల కేంద్రంలో పలు వ్యాపార సముదాయల యజమానులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఓ13ఏండ్ల బాలుడు వీధిలో తిరుగుతుండగా బాలకార్మిక శాఖ అధికారులు పట్టుకొని విచారించారు.ఆబాలుడు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిగా గుర్తించి హెడ్మాస్టర్ సాయిలు సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ నుతిరిగి పునఃరుద్ధ రించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... పరిశ్రమలలో కానీ వ్యాపార సంస్థల్లో కానీ ఇంటి పనుల్లో,పాలేరు పనుల్లో ఇలా పలు వ్యాపార సముదాయల్లో 14 సంవత్సరాలలోపు పిల్లల చేత పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాలకార్మిక శాఖ అధికారులు హెచ్చరించారు.ప్రమాదకరం కానీ వ్యాపార సముదాయల్లో14సంవత్సరాల లోపు పిల్లలు గనుక పనిచేసినట్లుతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అలాగే ప్రమాదకరమైన వ్యాపార సంస్థల్లో 18సంవత్సరాల లోపు పిల్లలు పనిచేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాల కార్మికులు, పిల్లలు,వీధి బాలలు ఎక్కడైనా పనిచేసినట్లయితే వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారిని ఫిట్ ఇంట్యూషన్ లో చేర్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వర్కర్ ముజాహిద్,సాధన, ప్రధానోపాధ్యాయులు సాయిలు,ఎండిఓ చరణ్ సింగ్, పోలీస్ శాఖ మహేష్, శివకృష్ణ, రిజ్వాన్, షీ టీం షౌకత్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో మెడల్స్ సాధించాలి

### మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా నుంచి జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించే మాస్టర్స్ అట్లెట్ లు జాతీయస్థాయిలోనూ మెడల్స్ సాధించి తిరిగి రావాలని నిజామాబాద్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్ పిలుపునిచ్చారు . ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు కేరళ రాష్ట్రంలోని త్రిశూర్ జిల్లా కున్నంగుళం లో జరిగే జాతీయస్థాయి మాస్టర్స్ అథెటిక్స్ పోటీలలో పాల్గొనే జిల్లా బృందానికి ట్రాక్ షూట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఈ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రత్యేక శ్రద్ధతో ఈ పోటీలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం దీనిపై ఆసక్తి పెంచుకుంటూ ప్రాతినిధ్యాల సంఖ్యను మెరుగుపరుస్తున్న నిజామాబాద్ జిల్లా మాస్టర్స్ అథ్లెట్ లను ఆయన అభినందించారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన స్ఫూర్తితోనే జాతీయస్థాయిలోనూ మెడల్ సాధించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా వచ్చే సంవత్సరం ప్రాతినిధ్యాల సంఖ్యను మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఆయన కోరారు. అనంతరం జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి బద్దం గోపిరెడ్డి, నిర్వహణ కార్యదర్శి కె. వి. కిరణ్ కుమార్, అశీలి గోపి, దినేష్ వాగ్మారే, పల్లవి రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## మిస్సింగ్ కేసును చేదించిన పట్టణ పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన బాలుడ్ని వారి తల్లిదండ్రులకు చెంతకు చేర్చి పట్టణ పోలీస్ సిబ్బంది బాలుని మిస్సింగ్ ఛేదించారు. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2వ జోన్ కు చెందిన పదో తరగతి విద్యార్థి తంగిళ్ళ సాత్విక్ (17) సోమవారం సాయంత్రం ట్యూషన్ కు వెళ్తానని చెప్పి, ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగి రాకపోవడంతో భయాందోళనలకు గురైన బాలుని తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తక్షణమే నాలుగు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, బ్లూ కోర్స్ సిబ్బందితో బాలుని వెతికారు. అదే విధంగా బాబు వివరాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించడంతో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులు సోషల్ మీడియాలో వచ్చిన కథనాన్ని చూసి, బాబుని గుర్తుపట్టి, పోలీసులకు బాలుని అప్పగించారు. బాలుని అతని తల్లిదండ్రులకు క్షేమంగా అందజేయడంతో పోలీస్ సిబ్బంది సేవలను ప్రజలు కొనియాడారు.

## స్విమ్మింగ్ పూల్లకు తక్షణమే మరమ్మతులు నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలలో గల సింగరేణి స్విమ్మింగ్ ఫూల్ లకు సింగరేణి కార్పొరేట్ యాజమాన్యం నిధులు వెచ్చించి, తక్షణమే మరమ్మతులు చేయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం నిర్మించిన స్విమ్మింగ్ ఫూల్ లు ఉపయోగ లేకుండా,ఇబ్బందికరంగా ఉన్నాయని ఆరోపించారు. సిమ్మింగ్ ఫూల్ లో సరైన ఫిల్టరైజేషన్ లేకపోవడంతో నాచు పేరుకుపోయి, గ్రీన్ వాటర్ ఉండటం వలన అందులో ఈత కొట్టిన వారికి దురదలు, చర్మ వ్యాధుల బారినపడి అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. స్విమ్మింగ్ ఫూల్ ల మరమ్మతుల గురించి యూనియన్ ఆధ్వర్యంలో ఏరియా జిఎం కు ప్రతిపాదన చేశామని గుర్తు చేశారు. సమస్య ఆర్థిక పరమైనది కావడంతో ఏరియా అధికారులు కార్పొరేట్ సివిల్ అధికారులకు ప్రతిపాదన చేయగా, కార్పొరేట్ అధికారులు సమస్యపై స్పందించకుండా కాలయాపన చేయడానికి ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తున్నారు. ఆరు నెలల నుండి స్విమ్మింగ్ ఫూల్ లు నిరుపయోగంగా ఉన్నాయని, కార్మిక సంక్షేమం కోసం నిధులు వెచ్చిస్తామంటున్న యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వాలకు వేలకోట్ల రూపాయలు అప్పనంగా అప్పజేబుతున్నారని విమర్శించారు. కార్మికులు కష్టించి, సింగరేణి లాభాల్లో నడపడానికి కంకణ బద్దులవుతున్న, ఇటువంటి సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేయడాన్ని తీవ్రంగా కార్మిక వర్గం వ్యతిరేకిస్తుందని తెలిపారు. తక్షణమే కార్మిక సౌకర్యార్థం నిధులు విడుదల చేసి, స్విమ్మింగ్ ఫూల్ లకు మరమ్మతులు నిర్వహించి, అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
29-01-2025


# అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





మంగళవారం కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా పరిషత్ నేరడ చిన్న గూడూరు, కేజీబీవీ నేరడ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించినారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉత్తమమైన ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులని,ఉత్తేజపరిచినారువిద్యార్థులు కేవలం పాస్ వరకే కాకుండా ఉన్నతమైనటువంటి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు వంటగది, ఆహార పదార్థాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించినారు. పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో తీసుకోవలసిన కోర్సుల గురించి కూడా వారికి క్యారియర్ గైడెన్స్ని అందజేయాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం వసతి గృహాల్లో అమలు చేస్తున్న మెనోచాట్ ప్రకారం ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, మంచి పోషకాహారం అందించాలని, నేరడ గ్రామం కురవి మండలం, చిన్నగూడురు మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలిక వసతి గృహం పరిసరాలను, విద్యార్థినీలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం చిన్నగుడురు మండల కేంద్ర హైస్కూల్లోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కచ్చితంగా మెనూ పాటించాలని, పదవతరగతి విద్యార్థుల రోజువారి గ్రాండ్ టెస్టుల ఉత్తీర్ణతను పరిశీలించారు. ఉత్తీర్ణత శాతం ఇంకా పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు, పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పగిడిపల్లి లలిత, స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఉపాధ్యాయులు, వసతి గృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ కృషి ఫలితంగానే సిపిఆర్ఎంఎస్ ఉత్తర్వులు జారీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి ఉద్యోగుల కొరకు బిఎంఎస్ కృషి ఫలితంగానే కంట్రిబ్యూటరి పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం (నాన్ ఎగ్జిక్యూటివ్)పథకం అవకాశం మార్చి 31, 2025 వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం(బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామిలు పథకంలో సభ్యత్వం పొందడానికి చివరి పొడిగింపు అవకాశం డిసెంబర్ 31, 2023 వరకు కల్పించగా, డిసెంబర్ 23, 2024లో రాయ్ పూర్ లో జరిగిన బోర్డ్ ఆఫ్ ట్రస్టీల 6వ సమావేశంలో కోలిండియా, అనుబంధ సంస్థల అర్హత కలిగిన నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ఉద్యోగులందరికీ సిపిఆర్ఎంఎస్(ఎన్ఈ) లో సభ్యత్వం పొందటం కోసం చివరిగా మార్చి 31, 2025 వరకు పొడిగిస్తూ, 60 వేల రూపాయలు సభ్యత్వం జమ చేయుటకు ఉత్తర్వులు జారీ చేశారు. అర్హులైన మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకంలో ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ మొత్తం చెల్లింపులకు సంబంధించి అంశాలను యాజమాన్యం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. 10వ వేతన ఒప్పంద కాలంలో పదవి విరమణ చేసి 40 వేల రూపాయల పూర్తి మొత్తాన్ని విరంగల్ ఇచ్చినా కానీ, ఏ కారణం చేతనైనా పథకంలో చేరిన ఉద్యోగులకు సంబంధించిన వసూలు చేయవలసిన కాంట్రిబ్యూషన్ మొత్తం 60 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగ పిల్లల కోసం సభ్యత్వం పొందాలనుకునే రిటైర్డ్ ఉద్యోగులు 20 వేల రూపాయలు చెల్లించాలని సూచించారు. సింగరేణి పదవి విరమణ పొందిన ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ, రహదారి భద్రత అంశాలపై డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా ఆబ్కారీ-మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలల స్థాయిలో ప్రహరీ క్లబ్స్ నిర్వహించడం జరుగుతుందని, బుధవారం పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ల ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్కి రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనదారులు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, రహదారిపై వాహనం నడిపే సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, వాహనం నడిపే సమయంలో ఏకాగ్రతతో నడపాలని, మానవ తప్పిదాల కారణంగానే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. డిసిపి భాస్కర్ మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన మాదకద్రవ్యాల సంబంధిత కేసులలో 2024 సంవత్సరంలో మాదక ద్రవ్యాలకు సంబంధించి 63 కేసులు నమోదు కాగా 167 మంది అరెస్టు అయ్యారని, 2023 సంవత్సరంలో 53 కేసులలో 82 మంది అరెస్టు అయ్యారని తెలిపారు. మాదకద్రవ్యాల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని, 35 మందిని డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు. జిల్లాలో 2023 సంవత్సరంలో ప్రమాదాల సంఖ్య 358గా నమోదై 120 మంది మృతి చెందారని, 63 మంది తీవ్రంగా, 285 మంది స్వల్పంగా గాయపడ్డారని, 2024 సంవత్సరంలో ఈ ప్రమాదాల సంఖ్య 453కు చేరుకోగా 147 మంది మృతి చెందారని, 40 మంది తీవ్రంగా, 433 మంది స్వల్పంగా గాయపడ్డారని తెలిపారు. జాతీయ రహదారి-63లో గూడెం- రాయపట్నం వంతె నుండి అర్జునగుట్ట వరకు 91 కిలోమీటర్ల పరిధిలో 2024 సంవత్సరంలో 49 ప్రమాదాలు జరుగగా 16 మంది మృతి చెందారని, జాతీయ రహదారి-363లో శ్రీరాంపూర్ జిఎం కార్యాలయం రోడ్ నుండి రేపల్లెవాడ గ్రామం వరకు గల 42 కిలోమీటర్ల పరిధిలో 33 ప్రమాదాలు జరుగగా 24 మంది మృతి చెందారని, రాష్ట్రీయ రహదారి-24లో ఇందనపల్లి నుండి కరీంనగర్ చౌరస్తా వరకు 47 కిలోమీటర్లు, రాష్ట్రీయ రహదారి-1లో ఇందారం అటవీ చెకోపోస్ట్ నుండి జైపూర్ ఎక్స్ రోడ్ వరకు 7.8 కిలోమీటర్ల పరిధిలో 13 ప్రమాదాలు జరుగగా 8 మంది మృతి చెందారని, జిల్లాలోని ఇతర రహదారులపై 5 ప్రమాదాలలో 5 మంది మృతి చెందారని తెలిపారు. 2024 సంవత్సరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 10 వేల మందికి పైగా చలాన్ల ద్వారా జరిమానా విధించడం జరిగిందని వివరించారు. జిల్లాలోని గ్రామాలు, మున్సిపాలిటీలకు అనుసంధానమై ఉన్న రహదారులపైకి పశువులు వచ్చినట్లయితే వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలాలకు తరలించాలని తెలిపారు. గుర్తించబడిన బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో రేడియం సూచికలు, ఆయా ప్రాంతాలను గుర్తించే విధంగా ప్రత్యేకమైన లైట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రతతో చదువుతూ వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ ఉషోదయ ఉన్నత పాఠశాల మైదానంలో కలాంస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సెలెన్స్ (కెఐవైఈ), యార్లగడ్డ అభిరామ్ మెమోరియల్ గ్రామ సేవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్స్పైర్ ఇండియా-2025 ఒక్క రోజు స్పేస్, డిఫెన్స్ ఎక్స్పో కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎన్ఆర్ఎస్సి శివశంకర్ లతో కలిసి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యార్థుల తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవడంతో పాటు దేశ రక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇస్రో, సాంకేతికత రంగంలో చెందుతున్న అభివృద్ధి, స్పేస్లో మారుతున్న పరిణామాలపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శన ఏర్పాటు చేయడం విద్యార్థుల అదృష్టమని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని, విజ్ఞానాన్ని పొందవచ్చునన్నారు. ఆసక్తి గల విద్యార్థులు భవిష్యత్తులో స్పేస్ అండ్ డిఫెన్స్ రంగాలను ఎంచుకొని, దేశ రక్షణలో పాలు పంచుకునేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**అర్హత కలిగిన వారందరికీ పథకాలు ఇప్పించడమే తమ లక్ష్యం**



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అమలు చేయడం పట్ల మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా ఒకేసారి నాలుగు పథకాలు అమలు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, దిశ కమిటీ సభ్యులు సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, ఎస్డి రసూల్, సారెపల్లి శేఖర్, గాదె శివప్రసాద్, అంతటి రామకృష్ణ, రెడ్డి పోగు సురేష్, కడియాల పుల్లయ్య, తదితరులున్నారు.

# హెచ్1ఐఎన్టియుసి యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ ప్రజా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం హెచ్1 ఐఎన్టియుసి యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికై ఎల్లప్పుడూ కృషి చేస్తామని విధుల పట్ల ఉద్యోగులంతా కలిసికట్టుగా పనిచేసే జిల్లాకు మరియు రాష్ట్రానికి దేశంలో మంచి పేరు తీసుకురావాలి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధికారులు జిల్లా ఇమినైజేషన్ అధికారి చందు నాయక్, జిల్లా మలేరియా అధికారి వెంకటరమణ , జిల్లా పాలన అధికారి మోతియా నాయక్ , డాక్టర్ బాబు రత్నాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సుదర్శన్ , రాష్ట్ర జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వేమిశెట్టి కృష్ణా రావు , సెక్రటరీ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నిర్మలా జ్యోతి ,ట్రెజరర్ శివ, సభ్యులు జ్యోతిరత్న, జానకి, రాజ్యలక్ష్మి కృష్ణవేణి రామకృష్ణ, గీత, రాజేశ్వరి, సుజాత, రేణుక, రాజమ్మ, బషీర్తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణకు నిధుల కేటాయించిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు

**మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని గార్లపాడు గ్రామం నుండి నాగులవంచ వరకు (వయా రామాపురం) బీ.టి రోడ్ విస్తరణకు 2.23 కోట్ల రూపాయల నిధులు నేడు మంజూరు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి రామాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అండగా నిలుస్తూ కృషి చేస్తున్న పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ కి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావుకి,మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబుకి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామకోటేశ్వర రావుకి,మండల కాంగ్రెస్ పార్టీకి,గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు.

# అలరించిన ఇన్ స్పేర్ ఇండియా సాంకేతిక ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:




జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాలలో కేఐవైఈ ఫౌండేషన్, అభిరామ్ మెమోరియల్ గ్రామసేవ ఆధ్వర్యంలో ఇస్రో, డిఆర్డిఓ సహకారంతో మంగళవారం నిర్వహించిన ఇన్ స్పేర్ ఇండియా-2025 కార్యక్రమంలో భాగంగా సాంకేతిక ప్రదర్శన అట్టహాసంగా నిర్వహించగా, ఆధ్యాంతం విద్యార్థులను ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, విశిష్ట అతిథులుగా డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఇస్రో సీనియర్ సైంటిస్ట్ ఈ శివశంకర్, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ యాదయ్య, ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శంకర్, మంచిర్యాల డిఎస్ఓ మధుబాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇస్రో, డిఆర్డిఏ నుండి తీసుకువచ్చిన సాంకేతిక, రక్షణ విభాగానికి సంబంధించిన నమూనాలను విద్యార్థులకు అవగాహన కల్పించేలా ప్రదర్శన నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు ముమ్ముందు డాక్టర్ సతీష్ రెడ్డి స్ఫూర్తితో ఇస్రో, డిఆర్డిఓ లాంటి సంస్థలో చేరి, ప్రభుత్వానికి, దేశ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల పరిసర ప్రాంతాల్లో చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సుమారు 7000 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఐవైఈ ఫౌండేషన్ సభ్యులు యార్లగడ్డ అభిరామ్ మెమోరియల్ గ్రామ సేవ సంఘం వ్యవస్థాపకులు వై చైతన్య బాలాజీ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన గుస్సాడి సాంప్రదాయ నృత్యం వీక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ఉషోదయ పాఠశాల చెందిన వివిధ రకాల క్లబ్ స్టాల్స్ లు, స్వాగత నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా మంచిర్యాల కరస్పాండెంట్లు, ఉషోదయ పాఠశాల ప్రిన్సిపల్ వై బాలాజీ, అకాడమిక్ డైరెక్టర్ వి సత్యనారాయణ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నమండవలో ఎస్బిఐ పాస్ బుక్స్ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో విద్యార్థుల యొక్క ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని పాఠశాలకే ఎస్బిఐ బోనకల్ వారిని గుండ్ల రాంబాబు సహకారం తో రప్పించి 40మందికి ఎస్బిఐ అకౌంట్ ఇప్పించడం జరిగింది. ఈ రోజు పిల్లలు కు పాస్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కి మరియు బ్యాంక్ సిబ్బంది కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మిత్ర మోదుగు ఉమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు, ఉపాధ్యాయులు పుల్లారావు, ఖాన్ పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 29-01-2025


# దోమల సమస్యలపై స్పందనేది..

- అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు ప్రాణ సంకటం..
- ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు ఆగ్రహం..
- శ్మశానవాటికల పరిశీలనలో ప్రజల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ స్మశాన వాటికలను స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.. ముందుగా బాలానగర్ డివిజన్ చరబండ రాజు కాలనీలోని స్మశానవాటికలను పరిశీలించి అక్కడ మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.. ముఖ్యంగా నీటి సదుపాయం లేదని అలాగే పిచ్చి మొక్కలు అస్తవ్యస్తంగా పెరిగి చాలా ఇబ్బందిగా ఉంటుందని .. ప్రధానంగా దోమల సమస్య ఎక్కువగా ఉ ందని స్థానికులు తెలపగా.. వెంటనే అక్కడ ఉన్న ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచనలు జారీ చేశారు ,కాంపౌండ్ వాల్ నిర్మించి పరిసరాలను శుభ్రం చేయాలని అలాగే నీటి సదుపాయం కల్పించాలని మూత్రశాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.. అనంతరం వినాయక నగర్ లోని స్మశాన వాటికను పరిశీలించి అక్కడ కూడా మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఎందుకు సరైన నిర్వహణ ఏర్పాట్లు చేయడం లేదని వెంటనే నీటి సదుపాయాలు మౌలిక వసతులు కల్పించి సానిటేషన్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్రధానంగా బాలానగర్ లోని నాలా పరిసర ప్రాంతాలు కాలనీలు బస్తీలలో దోమల బెడద ఎక్కువైందని అధిక్కారులు పట్టించుకోవడంలేదని స్థానికుల పిర్యాదుతో స్పందించిన ఎమ్మెలే శానిటేషన్ విభాగం అధికారులను, ఎంటమాలజీ విభాగం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగింగ్ క్రమం తప్పకుండా చేయాలని ఆదేశించారు. దోమలతో ప్రజలు అనారోగ్యం బారినపడకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ



సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు.

## తల్లిని చంపిన తనయుడు..

### డబ్బులు ఇవ్వకపోవడంతో నగలు తీసుకొని హత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నవ మాసాలు మోసి తన కొడుకును పెద్దగా చేసి సమాజంలో ఒక స్థాయికి తీసుకువచ్చిన కన్నతల్లి సచ్చే వరకు అండగా ఉండవలసిన కొడుకులు, కూతుళ్లు యములుగా మారుతున్నారు. ఒకవైపు కట్టుకున్న భర్తను వివాహేతర సంబంధానికి అడ్డం వస్తున్నారు అని భార్యలు ప్రియుడుతో కలిసి హత్యలకు పాల్పడుతుండగా. మరొకవైపు కన్నతల్లికి యముడుగా తనియులు మారుతున్నారు. తాజాగా బాన్సువాడ నియోజకవర్గం లో తల్లిని హత్య చేసినహొ తనయుడు ఘటన పొతంగల్ మండలం లోని జిల్లా పల్లిహోచోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన నేనావత్ రాములు తన తల్లి మంగ్లీ బాయ్ని డబ్బులు ఇయ్యాలని కోరగా ఆమె ఇవ్వకపోవడంతో వారం రోజుల క్రితం తల్లిని హత్య చేసి. మెడలో ఉన్న వెండి ఆభరణాలను తీసుకొని మృతదేహాన్ని చెరువు కట్ట వద్ద పడేసి. ఏమి తెలియనట్లు తన తల్లి అదృశ్యమైందని ప్రచారం చేశారు. తన తల్లి అదృశ్యం అయినట్లు పోలీస్ మంగ్లీ బాయ్ కొడుకు నేనావత్ రాములు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయంలో కోటగిరి పోలీసులు రాములపై అనుమానం కలిగి విచారించగా తన తల్లిని తానే చంపినట్లు అంగీకరించారు. మృతదేహం ఎక్కడ ఉంది చూపాలని పోలీసులు తెలుపగా చెరువు కట్ట వద్ద ఉందని మృతదేహాన్ని పోలీసులకు చూపించారు. కోటగరి పోలీసులు మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం బోధన్ కు తరలించి, సాంగ్లీ బాయి, హత్య వెనుక ఆమె కుమారుడు తో పాటు ఇంకెవరన్నా ప్రమేయం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ప్రస్తుతానికి నిందితుని అదుపులోకి తీసుకున్నారు.

## మద్నూర్ తాలూకా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని మద్నూర్ తాలూకా కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తల రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మాదిగ, ఉపకులాల ప్రతినిధులందరూ స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం లోని ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.


## ప్రయాగ్రాజ్ కుంభమేళలో పాల్గొన్న సద్గురు సోమలింగ శివాచార్య మహా స్వామీజీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రయోగ రాజ్ కుంభమేళ కార్యక్రమంలో సద్గురు సోమలింగ శివాచార్య మహా స్వామీజీ గారు పాల్గొనడం జరిగింది. సాధులు,నాగ సాధువులు, సన్యాసులు సంతులు అందరికీ మహా కుంభమేళాలో పుణ్యస్నాన అభిషేకానికి ఆహ్వానించడం జరిగింది. బిచ్కుంద మఠాధిపతులు, హిందూ ధర్మ పరిరక్షకులు, సనాతన ధర్మం గురించి ప్రవచనాలు ఇచ్చే సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామిజి కుంభమేళలో పుణ్యస్నానం అభిషేకం చేయడం జరిగినది.

## అధికారి బదిలీ అయినా బోర్డు మారలే



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న సమాచార హక్కు చట్టం బోర్డు పై ఉన్న అధికారులపేర్లు మారలేదు. భిక్కనూరు ఎంపిడిఓ బదిలీ అయి దాదాపు పది నెలల కంటే ఎక్కువ రోజులు అయింది. ఇప్పడి వరకు సమాచార హక్కు చట్టం 2005 బోర్డు మారలేదని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారులు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజలకు అవసరం ఉ ండే సమాచారం హక్కు చట్టం బోర్డుపై పేర్లు పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసుల నిఘాతో సమానం

### బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో సీసీటీవి పై అవగాహన

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో నవజీవన్ నగర్ సంక్షేమ సంఘం సహకారంతో సీసీటీవి పై అవగాహనా కార్యక్రమం బాలానగర్ సీఐ నర్సింహా రాజు నిర్వహించారు. ఇందులో భాగంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాలతోపాటు పోలీసు వ్యవస్థనూ రాష్ట్ర ప్రభుత్వం పటిష్టం చేసిందన్నారు. ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సరిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వంటి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల సహకారంతో నేరాలను అదుపు చేసేందుకు కృషి చేస్తుందని ఇందుకోసం నూతన టెక్నాలజీ సీసీటీవీలను సైతం వినియోగించుకోవాలన్నారు. ఇందులో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై స్థానిక ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.




ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసుల నిఘాతో సమానమని ఉదాహరణలతో ప్రజలకు వివరించారు. నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాల పాత్రను కీలకమని తెలియజేశారు. ప్రజాప్రతినిధులు, దాతలు, సంక్షేమ సంఘం కమిటీల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వ్యాపార, వాణిజ్య సముదాయాల్లోనూ యజమానులు సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఐ నాగి రెడ్డి, పోలీసు సిబ్బంది, సంక్షేమ సంఘం సభ్యులు అరుణ్, భాస్కర్ రెడ్డి, శ్రీరామ మూర్తి, రమేష్ నాయుడు, సులోచన రెడ్డి, ఎన్. శ్రీనివాస్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు

- కట్టడి చేయాలంటూ ప్రజాప్రతినిధులకు, పార్టీల నేతలకు విజ్ఞప్తి
- వినతి పత్రాలు అందించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జర్నలిస్టుల పేరుతో భవన నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ నాయకులను కట్టడి చేయాలని శాసనసభ్యులకు రాజకీయ పార్టీల నేతలకు కూకట్పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికే పూడి గాంధీ, కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, కూకట్పల్లి జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ లకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులకు డబ్బులు ఇవ్వాలని భవన నిర్మాణ దారులను బెదిరిస్తూ కొందరు పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాళ్ల వల్ల సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘం నేతలు సైతం జర్నలి స్టుల పేరు చెప్పి ఇళ్ల నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటు రాజకీయ నాయకులను, అటు అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### ఎవరైనా వసూళ్లకు పాల్పడొద్దు : గాంధీ

సామాన్యులను ఇబ్బంది పెట్టే విధంగా జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు ఎవరు పాల్పడిన సహించేది లేదని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. జర్నలిస్టు సంఘం మూకుమ్మడిగా అందరుకలిసి విజ్ఞప్తి చేయడం హర్షనీయమన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై,తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### మంచి పరిణామం: మాధవరం కృష్ణారావు

కూకట్పల్లి ప్రెస్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం శుభ పరిణావ ంమని కూకట్పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. సమాజంలో జర్నలిజం విలువలు దిగజార్చ కుండా ఉండేందుకు కూకట్పల్లి ప్రెస్ క్లబ్ శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మున్సిపల్ అధికారులతో జర్నలిస్టులతో కలిపి ఉమ్మడి సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టులను బద్నాం చేస్తూ డబ్బులు వసూలు చేసే వారు ఎవరైనా సరే వదిలి పెట్టొద్దని చెప్పారు.

### అన్ని విధాలుగా సహకరిస్తా: బండి రమేష్

కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ అన్ని విధాలుగా







సహకరిస్తానని కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. సామాన్యులను జర్నలిస్టుల పేరుతో ఎవరు ఇబ్బందులు పెట్టినా కూడా సరి అయింది కాదన్నారు. ఇప్పటి నుంచైనా ఈ అంశంపై అందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు తొట్ల పరమేష్, ఆర్కే దయాసాగర్, మామిడాల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, కార్యదర్శి రంజిత్ కుమార్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాణిక్య రెడ్డి, గంగరాజు, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, సదా మహేష్, హరిబాబు, నజీర్, నాగరాజు, బంటు ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, చంద్ర, పవన్, తిరుపతి, భాస్కర్, నర్సింగరావు, వెంకట్రావు, సోమిరెడ్డి, శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# జనం లేక వేలవేల బోతున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం..

**దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే**

**ఉనికి కాపాడు కోవడం కోసమే పర్యటనలు**

**కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో జనాలు లేక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెలవెల బోతోందని, దిక్కుతోచని స్థితిలో ఏం చెయ్యాలో అర్థం కాక తన ఉనికిని కాపాడుకోవటం కోసమే “నేను ఉన్నాను, ఎక్కడా పోలేదు” అని చెప్పకనే చెబుతూ స్మశానాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటనలు చేస్తున్నాడని ఆయనపై కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో లేదు లేదు గత ఐదు ఏళ్లలో స్మశానవాటికలో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే ఎందుకు పునుకోలేదని, ఇప్పుడు కొత్తగా ఓల్డ్ బోయిన్పల్లి, బాలానగర్ డివిజన్ లలో స్మశానాలు తిరుగుతుండటం హాస్యాస్పదంగా ఉ ఒదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యని అభివృద్ధి, ఇప్పుడు తిరుగుతూ అక్కడ అభివృద్ధి ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేస్తలేదని దుమ్మెత్తి పోయడం ఒక్కటే పనిగా ఎమ్మెల్యే పెట్టుకున్నాడని అన్నారు. ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లోని అద్దె భవనంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని ఖాళీగా ఉన్న మోడల్ మార్కెట్ భవనంలోకి తరలించలేకపోవడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనంగా ఉ ఒదన్నారు.చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే భూతద్దంలో చూపిస్తూ అధికారులపై నోరు పారేసుకుంటున్నాడని పేర్కొన్నారు. తన మాట అధికారులు ఎవరూ వినడం లేదని స్మశానాల పేరుతో అధికారులను ఎమ్మెల్యే వెంట తిప్పుకునే ప్రయత్నమే చేస్తున్నాడు తప్ప తన పర్యటనతో ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. స్మశానాలలో తిరుగుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాడని పేర్కొన్నారు.

# జాన్కంపేట్‌లో అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి..

- రక్తపు మడుగులో పడి ఉన్న శవం..
- గ్రామస్తుల సమాచారంతో ఘటన స్థలానికి పోలీసులు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.గ్రామస్తులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాన్కంపేట్ గ్రామానికి చెందిన బత్తులనర్సయ్య (60) అనే వ్యక్తి అనుమాస్పద స్థితిలో రక్తపు మడుగులో ఇంట్లో మృతి చెంది ఉన్నారని అన్నారు.అయితే ఉదయం నుంచి మృతునికి కొడుకు రాజశేఖర్ తో గొడవ జరుగుతుందని ఈక్రమంలోనే మంగళవారం రాత్రి సమయంలో కన్న కొడుకే తండ్రిని హతమార్చి ఉంటాడని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పోలీసులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్ష నివేదిక వచ్చిన అనంతరం మృతి కారణాలు తెలియ రావచ్చునని పోలీసులు అన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా గత రెండు సంవత్సరాల క్రితం మృతుని పెద్ద కొడుకు పోచంపాడులో అనుమానస్పద స్థితిలో మృతి చెందగా భార్య అనారోగ్యంతో మృతి చెందింది.



# బాన్సువాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రత..

**పట్టించుకోని అధికారులు.. ఇబ్బందుల్లో రోగులు..**



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఓపి ఏరియాలో బాత్రూం, లెట్రిన్, ఓపి హాల్లో, జనరల్ హాల్లో, లెట్రిన్ మధ్యల తిరుగుతున్న పేషెంట్లు. దుర్వాసనతో హాస్పిటల్ వచ్చిన పేషెంట్లు ఇబ్బందులు ఉన్న రోగాలు పోవాలని హాస్పిటల్కు వస్తే లేనిరోగాలు అంటుకుంటాయి. శుభ్రం చేయని శానిటేషన్ వర్కర్స్, పట్టించుకుని మెయింటినెన్స్ సిబ్బంది. పేరు గొప్ప ,ఊరు దిబ్బ అన్నట్టే బాన్సువాడ ఏరియా ఆసుపత్రి పరిస్థితి అధ్వానం గా మారింది. గతంలో జాతీయస్థాయి అవార్డు పొందిన హాస్పిటల్ లో శుభ్రత ఎక్కడ అని ప్రశ్నిస్తున్న ప్రజలు. ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకుని హాస్పిటల్స్ శుభ్రంగా ఉ ంచాలని కోరుతున్న ప్రజలు. హాస్పటల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న బిజెపి నాయకులు గుడుగుట్ల అనిల్ కుమార్ ఉన్నత అధికారులు స్పందించి మెయింటెనెన్స్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఉద్యోగులందరూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ లు తెలిపారు. మంగళవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా నూతన డైరీ, క్యాలెండర్– 2025 ను ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా టీఎన్జీవో డైరీని, నూతన సంవత్సర క్యాలెండర్– 2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావ్, అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ లు మాట్లాడుతూ, టిఎన్జీవో డైరీ, క్యాలెండర్ ను మంచి విషయాలతో, ఉపాధ్యాయులకు ఉ పయోగపడే విధంగా తయారు చేశారని కొనియాడారు. టీఎన్జీవో డైరీ ప్రతి ఉద్యోగికి విధి నిర్వహణలో ఉపయోగపడే జిఓ లు అన్ని డైరీలో పొందుపరిచారని, వివరాలు చాలా క్లుప్తంగా ఉన్నాయని, ఇది ప్రతి ఒక్క ఉద్యోగికి అవి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ముందుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తో ఉద్యోగుల సమస్యలను చర్చించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకుపోయి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాబురావు, కోశాధికారి ఏ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, అంజయ్య, సంయుక్త కార్యదర్శులు సునీత, పద్మలత ప్రభు, వెంకటకృష్ణ, పబ్లిసిటీ కార్యదర్శి యూసఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్, సంజీవ్, ప్రణవానంద్ లు పాల్గొన్నారు.



# శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో శివదీక్ష స్వాములకు భిక్ష..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు శివదీక్ష మాలా ధరించిన స్వాములకు అన్నప్రసాద వితరణ దాత మెరుగు అంజవ్వ– లక్ష్మణ్, మెరుగు లావణ్య– సతీష్, హైదరాబాద్ వారి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చన చేపట్టారు. అమ్మవారిని అందంగా అలంకరించి ధూప,దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. అన్నప్రసాద వితరణ దాతకు పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. విశ్వపాలని జగన్మాత కరుణాకటాక్షములు ఎల్లవేళల వారిపై, వారి కుటుంబ సభ్యులపై ఉండాలని అమ్మవారిని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పర్ లింగం, ప్రతినిధులు కోటగిరి రవికుమార్, శ్రీనివాస్, బాసం కాశీనాథ్ తో పాటు శివదీక్ష మాల ధరించిన స్వాములు, కాలనీవాసులు, అమ్మ స్వాములు, అమ్మవారి భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమపై డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కూకట్పల్లి మూసాపేట సర్కిల్స్ డిప్యూటీ కమిషనర్లతో మంగళవారం మూసాపేట మున్సిపల్ కార్యాలయంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంక్వయిరీ, కేటాయింపు అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల జారీ శానిటేషన్, టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న పెద్ద ఎత్తున అవినీతి పై రమేష్ ఇరువురు డిప్యూటీ కమిషనర్లతో చర్చించారు అధికారుల అలసత్వం అవినీతి కారణంగానే నియో జవర్గంలో అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని నిరోధించాల్సిన అవసరం ఉ ందని రమేష్, పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు వంశీకృష్ణ, గంగాధర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# అమీన్పూర్ మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎడ్ల రమేష్ ఘనసన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – ప్రతినిధి



పటాన్చెరు నియోజకవర్గం మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ కి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎడ్ల రమేష్, కౌన్సిలర్ పద్మావతి గోపికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడ్ల రమేష్ మాట్లాడుతూ అమీన్పూర్ మున్సిపల్ ప్రతి కౌన్సిలర్ కి సహకరించిన కాంట్రాక్టర్స్ శుభాభినందనలు తెలుపుతూ ఈ సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి కాట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మావతి గోపి లక్ష్మయ్య దుర్గపు రఘు ఎడ్ల జనార్ధన్ ప్రశాంత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సియం సహాయ నిధి పేదల పాలిట గొప్ప వరం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కూకట్ పల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా 149–బేగంపేట్ డివిజన్ కు చెందిన షేక్ జాంగిర్ బాబా బిఆర్ ఎస్ బేగంపేట్ డివిజన్ మాజీ మైనార్టీ అధ్యక్షుడు, సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా 60,000 /– రూపాయల చెక్కును అందజేశారు.. షేక్ జహంగీర్ బాబా తన కాళ్ల కి ప్లాస్టిక్ లెగ్ పెట్టుకోవడానికి సహకరించిన కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా , సాయి శ్రీనివాస్ కి బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, అధ్యక్షుడు సురేష్ కుమార్ యాదవ్ కి , ప్రధాన కార్యదర్శి నరేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (29-01-2025)mADKAA_times of varha main (13-2).qxd 1/29/2025 6:27 AM Page 8

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
29-01-2025


## షైన్ హైస్కూల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రావి నూతల గ్రామంలో షైన్ హైస్కూలు లో వాహన అధికారి వరప్రసాద్, అసిస్టెంట్ వాహన తనిఖీ అధికారి ఎన్ రవిచంద్రన్ తో కలిసి పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని, నిదానంగా వెళ్ళటం వలన రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో చాలా మంది మరణిస్తున్నారని, మరి కొంతమంది శాశ్వత అంగవైకల్యం తో బాధపడుతున్నారని రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా, షేక్ లాల్ మహమ్మద్, స్కూల్ ప్రిన్సిపల్ పి. నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ ప్రసిదా, బస్ ఇంచార్జ్ కోసూరు రవి, కానిస్టేబుల్ అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### సబ్ ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను నమ్మదగిన సమాచారం సమాచారం మేరకు ఇట్టి వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని సబ్ ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణ తెలిపారు.వారి వద్ద నుండి మూడు ద్విచక్ర వాహనాలు మూడు సెల్ ఫోన్లు 5160 నగదును స్వాధీనం చేసుకున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజలు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంలో సమాచారం ఇవ్వడానికి 100 నంబర్ కు ఫోన్ చేయడం ద్వారా సమాచారం ఇచ్చిన వ్యక్తుల యొక్క సమాచారం గోప్యంగా ఉంచటం జరుగుతుందని తెలిపారు.

## బ్యాంకు ఉద్యోగిని వెంబడించిన పులి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విధులు ముగించుకొని బైక్ పై తిరుగు పయనమైన బ్యాంకు ఉద్యోగికి పులి వెంట బడిన ఘటన ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ శివారులో చోటు చేసుకొంది.వివరాలిలా ఉన్నాయి..ఠాణాకలాన్ ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ లో క్యాషియర్ గా విధులు నిర్వహిస్తున్న మాసూద్ అనే ఉద్యోగి మంగళవారం రోజువారీగా విధులకు వచ్చాడు.అయితే పెండింగ్ పనులు ఉండడంతో ఇంటికి వెళ్లేందుకు లేటయింది. పనులు మొత్తం పూర్తి చేసుకొని 7గంటల ప్రాంతంలో ఠాణాకలాన్ నుండి నిజామాబాదు వైపు బైక్ పై వెళుతుండగా మార్గమధ్యలో ఠాణాకలాన్ శివారులోని సబ్ స్టేషన్ ప్రాంతంలో ఓపులి వెంటబడింది.దీంతో భయబ్రాంతులకు లోనైన మాసూద్ బైక్ ను వేగంగా నడిపి పులి బారినుండి తప్పించుకొన్నాడు.ఈ విషయాన్నీ గ్రామస్తులకు తెలపడంతో వారు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు.దీంతో ఫారెస్ట్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని ఆనవాళ్ళకోసం గాలించారు.రాత్రి కావడంతో పులికి సంబందించిన ఆనవాళ్లు లభించలేదని, పులికోసం బోను ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రతాప్ తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒక్కొక్కరుగా కాకుండా గుంపులుగా వెళ్లాలని సూచించారు.

## ప్రకృతి వనంగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి)..

ఇవ్వకపోవడం వల్ల ఎకో టూరిజం వెనుక పడుతుందని చెప్పారు. వికారాబాద్‌లో సాధారణంగా చుట్టుపక్కల ప్రాంతాల కంటే రెండు డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని, అందుకే ఇక్కడ టీవీ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. అందుకే వికారాబాద్ ప్రాంతాన్ని ఎకో టూరిజంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఎకో టూరిజానికి ఎక్స్‌పీరియమ్ ఒక ప్రతిపాదిక అవుతుందన్నారు. దీనికి రామదుగు రాందేవ్ రావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు చెప్పారు. ఈ ఎక్స్‌పీరియమ్ కేవలం ఒక వ్యాపార కేంద్రంగానే కాకుండా పర్యాటక క్షేత్రంగా అవతరిస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మన రైతులు కేవలం వరి పండించడమే కాదని, ఇలాంటి మొక్కలు కూడా పెంచేలా చేయాలనుకుంటున్నామని తెలిపారు. రెండూ మూడు సంవత్సరాలు నిండే వరకు మొక్కలు పెంచితే వాటిని తీసుకెళ్లి నాటితే ఎక్కువగా బతుకుతాయని, వాటిని ఒక సీజన్ కాపాడితే సరిపోతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ విధివిధానాలను చర్చించి సవరించి ప్రకృతి పరిరక్షణ కోసం పాటుపడతామని హామీ ఇచ్చారు. వనజీవి రామయ్యకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చిందని, మొక్కలు నాటడంలో రాణించినందుకు ఆయనకు ఈ గుర్తింపు వరించిందని అన్నారు. రామయ్య లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. 85 దేశాల నుంచి మొక్కలు తెచ్చి ఎక్స్‌పీరియమ్‌ను ఆహ్లాదకరంగా చేస్తున్నం దుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆసియాలోని అతిపెద్ద హంపి థియేటర్ వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఎక్స్‌పీరియం గురించి సోషల్ పోస్ట్ డిజిటల్ మీడియా రూపొందించిన ఆడియో విజువల్‌ను సీఎం లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డీవో చంద్రకళ, శంకర్‌పల్లి తహసీల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొండల్లో దేవేంద్రుడు..

# గుండెల్లో కొలువైనాడు దేవేంద్రస్వామి

- నేడు మాఘ అమావాస్య పుణ్యకారోత్సవము
- ప్రతి ఏట మాఘ అమావాస్య రోజులు ప్రత్యేక పూజలు
- గుట్టపై శివుడు సీతారామ చంద్రుల ఆలయాలు. సమాజ సిద్ధ కోనేటి స్నానాలు





టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి శివారులోని దేవేంద్రుని గుట్టపై పెద్దగా ప్రాచుర్యంలోకి రాని అతి పురాణత దేవేంద్ర స్వామి ఆలయం ఉంది. ఇక్కడ రెండు ఆలయాలు ఉండగా ఒక దానిలో పురాతన శివలింగం. మరో దాంట్లో సీతారామ చంద్రుల ప్రాతిమలు ఉన్నాయి. గుట్ట చరిత్ర గురించి స్పష్టంగా ఎవరికి తెలియనప్పటికీ దేవేంద్రుడు వెలిసిన ఆలయాలు దేశంలో రెండే మాత్రం ఉన్నాయని. అందులో వారణాసిలో ఒకటిగా..



రెండవది పెద్ద మల్లారెడ్డిలో ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఏటా అమావాస్య రోజున ఈ ఆలయాన్ని పెద్ద మల్లారెడ్డి, ఇస్సన్నపల్లి, బాగర్తి పల్లి, మల్లుపల్లి, తాండ, అయ్యరుపల్లి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో దర్శించు కుని మొక్కులు తీర్చుకుంటారు. ఇక్కడ గుట్ట పైన సహజసిద్ధంగా ఏర్పడిన కోనేరులో స్నానం చేసి దర్శించుకుంటే కోరిన కోరికను తీరుతాయని భక్తుల విశ్వాసం. ఇటీవల దాతల సహకారంతో రోడ్డు మార్గం రేకుల షెడ్డు నిర్మించారు. వారం వారం భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పెద్ద మల్లారెడ్డి గ్రామస్తులు తెలిపారు. గుడి డెవలప్మెంట్ కు సహకరించిన మార్కెట్ కాంట్రాక్టర్ బాలగోని సాయిబాబా గౌడ్, గ్రామస్తులు దాతలు ముందుకు వచ్చి గుడి అభివృద్ధి పనులను చేయించారు.



## పసుల రామ్మూర్తి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### మాక్లూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



పసుల రామ్మూర్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాక్లూర్ మండల ఎం ఆర్ పి ఎస్ కమిటి ఆధ్వర్యములో మాక్లూర్ మండల మాదిగ కులస్తులు మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పైన అనుచిత వాక్యాలు చేసిన, మాల మహానాడు జాతీయ అధ్యక్షులుగా చెప్పుకుంటున్న పసుల రామ్మూర్తిపై, మంగళ వారం మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో హత్యాయత్నం కేసు నమోదు చెయ్యాలని మాక్లూర్ మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాదిగ,ఎం ఎం ఎస్ జిల్లా కన్వీనర్ గుంట పద్మ మాదిగ, ఎఆర్ పియస్ అధ్యక్షులు, ఎంఎస్‌పి మండలం అధ్యక్షులు భాస్కర్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు దర్గల సాయిలు మాదిగ, అధికాప్రతినిధి కంఠం రమేష్ మాదిగ, శేఖర్ మాదిగ,మండల మాదిగ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## అన్నదాతలూ కాంగ్రెస్‌ని నిలదీయండి

మొదటి పేజీ తరువాయి)..

సర్పంచ్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు రైతుభరోసా వేస్తామంటున్నారని దుయ్యబట్టారు. రైతులకు మేలు చేయాలనే ఏకైక లక్ష్యంతో నాటి సీఎం కేసీఆర్ 2017 యాసంగి నుంచి ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా రైతుబంధు కింద పెట్టుబడి సాయం అందించారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, రూ.49,500 కోట్ల నిధులు ఈ పథకానికి అవసరమని అంచనావేసి.. చివరకు రూ.12వేల కోట్లకు లోబడే రుణమాఫీ చేశారని అన్నారు. రుణమాఫీపై సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లి అయినా, సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అయినా ఏదైనా ఒక ఊరు వెళ్లి అక్కడి రైతులు వందశాతం రుణమాఫీ అయిందంటే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరితే, సీఎం నోరుమెదపడం లేదని ఎద్దేవా చేశారు. ధాన్యం బోనస్ విషయంలోనూ రైతుల్ని మోసం చేశారని, అన్నిరకాల ధాన్యానికి ఇస్తామని చెప్పి, చివరకు సన్నవడ్లకేనంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని దుయ్యబట్టారు. రైతులు రైతుభరోసా వద్దంటున్నారని, బోనస్ ఇస్తే చాలంటున్నారని వ్యవసాయమంత్రి ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. ప్రతీ రైతుకు ఈ ప్రభుత్వం ఎకరాకు రూ.17,500 బకాయి ఉందని, స్థానిక ఎన్నికల ఓట్లకు వచ్చినప్పుడు రైతులు ఈ నిధుల కోసం నిలదీయాలని సూచించారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 410 మంది రైతులు, 55 మంది గురుకులాల విద్యార్థులు, వందమంది ఆటోడ్రైవర్లు, 35మంది చేనేత కార్మికులు చనిపోయారని వీటన్నింటికీ ఈ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అహంకారం, ఆకారాలు, పెరిగాయి తప్ప ఈ ఏడాదిలో నల్లగొండకు చేసిందేమీ లేదని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యే జగదీష‌రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ సీఎంగా ఉన్న హయాంలో తెలంగాణలో రైతును రాజుగా చేసి నిలబెట్టారని అన్నారు.

## భూకబ్జాలపై హైడ్రా మరోసారి కన్నెర్ర

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫెన్సింగ్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నెంబర్ 193, 194,323 లలోని 24 ఎకరాల స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడను పద్మావతి నగర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు గతంలో కూల్చివేశారు. అనంతరం సదరు ఫెన్సింగ్‌ను మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిష్ల రమేష్, రోహిత్ పుల్లారెడ్డిలు తిరిగి నిర్మించారని అసోసియేషన్ వాసులు పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు హైడ్రా ఫిర్యాదు ఇవ్వడంతో అధికారులు తిరిగి మళ్ళీ ప్రహరీగోడను కూల్చి వేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తనుజ, వెంకటేష్ మాట్లాడుతూ.. . గతంలో అధికారులు కూల్చిన గోడను తిరిగి నిర్మించడంతో తమకు సంబంధించిన ప్లాట్లను చేరుకోవడం ఇబ్బంది కరంగా ఉందని తమ స్థలాలను కబ్జా చేయడానికి యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఏసీబీవలలో అవినీతి తిమింగలం

### లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

### పోలీస్ స్టేషన్ కేంద్రంగా బహిరంగంగా సెటిల్మెంట్ దందాలు




టైమ్స్ ఆప్ వార్త సూర్యాపేట - తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఈ మేరకు ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజులు పీడీఎస్ బియ్యం కేసులో మూడు లక్ష రూపాయలు డిమాండ్ చేసిలంచం తీసుకుంటుండగా ఏసీబీ దాడులు చేసి పట్టుకున్నారు. సిద్దిపేట జిల్లా వడ్డేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో దాడులు చేయగా పట్టుబడ్డారు. డిమాండ్ చేసిన మూడు లక్షల రూపాయలలో గతంలో లక్ష రూపాయలు ఇవ్వగా నేడు మరో లక్ష తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ జగదీష్ చందర్, సి.ఐ వెంకట్ రావు, సి.ఐ రామ రావు, సిబ్బంది శ్రీదర్,నరేష్,సంపత్ 17 మంది సిబ్బంది పాల్గొన్నారు , కాగా తుంగతుర్తి నాగారం సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఎస్సైలు సీఐలు ప్రైవేటు డ్రైవర్లను నియమించుకొని అక్రమ దందాకు పాల్పడుతున్నారని తెలిసింది. తిరుమలగిరి ఎస్ఐ సురేష్ తన డ్రైవర్ గా ప్రైవేటు వ్యక్తి నియమించుకొని అక్రమ దందాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది ఇదే డ్రైవర్ నాటు సారా గంజాయి విక్రయించే వారికి సహకరిస్తున్నారని ఆరోపణ లు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ డ్రైవర్లను వెంటనే తొలిగించాల్సిందిగా పలువురు ప్రజలు కోరుతున్నారు.

## పెట్టుబడులన్నీ పారదర్శకమే

మొదటి పేజీ తరువాయి)..

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీయాలని కొందరు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారనీ, దాన్ని ప్రపంచ పారిశ్రామికవేత్తలు పటాపంచలు చేశారని అన్నారు. ఈ పెట్టుబడులు ఆషామాషీగా రాలేదనీ, ప్రధానిగా పీవీ నర్సింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు, మన్మోహన్‌సింగ్ హయాంలో వాటి కొనసాగింపులో భాగంగానే వచ్చాయని విశ్లేషించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం నిరంతర ప్రక్రియ అనీ, రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా, రాష్ట్రాభివృద్ధిలో అందరూ కలిసిరావాలని కోరారు. వచ్చిన పెట్టుబడులకు సంబంధించి భూకేటాయింపులు, అనుమతుల మంజూరు ప్రక్రియను వేగవంతంగా చేస్తామన్నారు. నైపుణ్య శిక్షణ కోసం సింగపూర్‌లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ (ఐటీఈఎస్) సంస్థతో ఇక్కడి యంగ్ ఇండియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఆ దేశంలో పదవ తరగతి పూర్తికాగానే విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇస్తారనీ, దాన్నే ఇక్కడ కూడా అమల్లోకి తెస్తామన్నారు. దానితో పాటు ఆదేశ విద్యార్థులు ఇక్కడి యంగ్ ఇండియా యూనివర్సిటీలో విద్యను అభ్యసించేలా, ఇక్కడి విద్యార్థులు సింగపూర్‌లోని ఐటీఈఎస్‌లో శిక్షణ తీసుకొనేలా ఒప్పందం చేసుకున్నామని వివరించారు. గత ఏడాది దావోస్ నుంచి రూ.40వేల కోట్ల పెట్టుబడులు 28 కంపెనీలతో చేసుకున్నామనీ, దానిలో 15 కంపెనీలు యాక్టివ్‌లో ఉండగా, మరో పది ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయనీ, మరికొన్ని ఎర్లీ స్టేజ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల్ని జీర్ణించుకోలేని కొందరు వ్యక్తుల మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన పెట్టుబడులు, తమ ప్రభుత్వ హయాంలో వచ్చిన పెట్టుబడులపై 2028లో కాంపారిటెల్ టేబుల్ (పోలుస్తూ) తెస్తామన్నారు. అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసినా, వాటిని విస్తరిస్తామంటూ ఒప్పందాలు చేసుకుంటే తప్పు ఏంటని ప్రశ్నించారు. ఈ ఏడాది దావోస్, సింగపూర్ పర్యటనలో 49,550 ఒప్పందాల ద్వారా రూ.1,82,950 కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, దీనివల్ల రాష్ట్రంలోని నిరుద్యోగులకు 51,400 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగానే తమ ప్రభుత్వ విధాన నిర్ణయాలు ఉంటాయని స్పష్టంచేశారు. ప్రపంచ దేశాలు చైనాకు వ్యతిరేక ఆర్థిక వ్యవస్థల కోసం అన్వేషిస్తున్నాయనీ, వారికి ప్రత్యామ్నాయంగా భారతదేశం కనిపిస్తున్నదనీ, అందులో తెలంగాణకు తొలి ప్రాధాన్యత ఉందని విశ్లేషించారు. బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫార్ములా ఈరేస్‌పై సీఎంకు వ్యతిరేకంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడాన్ని విలేకరులు ప్రస్తావించగా, ఆయన బానిస సంకెళ్లు తెంచుకోవాలని తాను కోరుకుంటున్నాననీ, ఏడాది క్రితం అయన ఏం మాట్లాడాడో అందరికి తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999